# ముఖ్యమైన ఆపరేషన్స్

## మిలటరీ

**1. ఆపరేషన్ పోలో (1948) :** నిజాం ఉస్మాన్ అలీఖాన్(అసఫ్ జా-7) పాలనలో ఉన్న హైదరాబాద్ రాష్ట్రాన్ని (రాజ సంస్థానం) భారత దేశంలో విలీనం చేయడానికి భారత సైన్యం జరిపిన 'హైదరాబాద్ పోలీస్ యాక్షన్' సాంకేత నామమే 'ఆపరేషన్ పోలో'. 1948 సెప్టెంబర్ 17న అప్పటి ఉపప్రధాని సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో అపరేషన్ పోలో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. దేశంలోనే అత్యధికంగా 17 పోలో మైదానాలు హైదరాబాద్ రాష్ట్రంలో ఉండటంతో ఈ సైనిక చర్యను 'ఆపరేషన్ పోలో' అని అభివర్ణించారు.

**2. ఆపరేషన్ విజయ్ (1961):** పోర్చుగీసు పాలన నుంచి గోవా విముక్తికి భారత సైన్యం జరిపిన చర్యే 'ఆపరేషన్ విజయ్'. 1961 డిసెంబర్ 18 -19 న భారత త్రివిధ దళాలు 36 గంటలపాటు జరిపిన దాడిలో గోవా భారత దేశ వశమయ్యింది. దీంతో గోవాలో 451 సంవత్సరాల పోర్చుగీసు పాలన అంతమయ్యింది. గోవా భారత దేశంలో భాగమయ్యింది.

**3.ఆపరేషన్ బ్లూ స్టార్ ( 1984):** సంత్ జర్నాయిల్ బింద్రాన్‌వాలే నాయకత్వంలో స్వర్ణ దేవాలయాన్ని (అమృత్‌సర్) ఆక్రమించిన సిక్కు వేర్పాటువాదులను తొలగించి దేవాలయాన్ని విముక్తం చేయడానికి అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ జరిపిన సైనిక చర్య. 1984 జూన్ 3-6 తేదీల్లో జరిపిన ఈ సైనిక చర్యలో ట్యాంకులు, ఆర్మీ వాహనాలు విరివిగా వినియోగించారు. వందలాది మంది సిక్కు మిలిటెంట్లు, సామన్య ప్రజలు, సైనికులు ప్రాణాలు కోల్పోయారు. స్వర్ణ దేవాలయ ప్రాంగణానికి తీవ్ర నష్టం వాటిల్లింది.

**4. ఆపరేషన్ ఉడ్ రోజ్ (1984):** ఆపరేషన్ బ్లూ స్టార్ అనంతరం సైనిక చర్యకు వ్యతిరేకంగా వచ్చే నిరసనను నిరోధించేందుకు 'ఆపరేషన్ ఉడ్ రోజ్' పేరిట సైన్యం అనేక చర్యలు తీసుకుంది. అతి పెద్ద సిక్కు రాజకీయ పార్టీ అకాలీ దళ్‌కు చెందిన ప్రముఖ నాయకులను అరెస్టు చేశారు.'ఆల్ ఇండియా సిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్'ను నిషేధించారు. ఈ ఆపరేషన్‌పై దేశంలో వివిధ వర్గాలనుంచి విమర్శలు వచ్చాయి.

**5. ఆపరేషన్ మేఘదూత్ (1984):** వివాదాస్పద కాశ్మీర్ ప్రాంతంలోని సియాచిన్ గ్లేసియర్‌ను పాక్ సైన్యం నుంచి తిరిగి స్వాధీనం చేసుకోవాడానికి భారత సైన్యం జరిపిన దాడినే 'ఆపరేషర్ మేఘదూత్' అంటారు. ఈ చర్య 1984 ఏప్రిల్ 13న ప్రారంభమయ్యింది. అత్యంత ఎత్తులో మానవ నివాస యోగ్యం కాని ఈ గ్లేసియర్‌పై భారత సైన్యం పాక్ ఆర్మీపై పై పట్టు సాధించి సియాచిన్ గ్లేసియర్‌ను పూర్తి ఆధీనంలోకి తీసుకుంది. ఈ ఆపరేషన్ తర్వాత స్థిరపడిన 'యాక్చువల్ గ్రౌండ్ పొజిషన్ లైన్'

(ఏజీపీఎల్)కు ఇరు వైపుల (6400 మీటర్లు లేదా 21000 అడుగుల ఎత్తులో) భారత్, పాక్ సైన్యాలు నిరంతరం పహరా కాస్తుంటాయి.

**6. ఆపరేషన్ పవన్ (1987):** తమిళ టైగర్ల (ఎల్‌టీటీఈ–లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం)ఆక్రమణలో ఉన్న జాఫ్నా నగరాన్ని (శ్రీలంక) స్వాధీనం చేసుకోవడానికి భారత్ శాంతి పరిరక్షక దళం (ఐపీకేఎఫ్–ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్) నిర్వహించిన సైనిక చర్యనే 'ఆపరేషన్ పవన్' అంటారు. 1987 చివరలో మూడు వారాల పాటు జరిగిన హోరాహోరీ పోరాటంలో భారత సైన్యం తమిళ టైగర్లను పారదోలి జాఫ్నాను స్వాధీనం చేసుకుంది. ఈ పోరులో 214 మంది భారత (శాంతి పరిరక్షక) సైనికులు ప్రాణాలు కోల్పోయారు.

**7. ఆపరేషన్ విరాట్ ,ఆపరేషన్ త్రిశూల్, ఆపరేషన్ చెక్‌మేట్ (1988):** శ్రీలంక ఉత్తర ప్రాంత ప్రావిన్స్‌లైన మన్నార్ నుంచి ముల్లతీవు, ఎలిఫెంట్ పాస్ నుంచి వావునియా వరకూ తమిళ టైగర్ల పట్టులో ఉన్న ప్రాంతాలను స్వాధీనం చేసుకుని వారి రహస్య స్థావరాలను ధ్వంసం చేసే లక్ష్యంతో భారత శాంతి పరిరక్షక దళం ఈ ఆపరేషన్లను జరిపింది. 1988 ఏప్రిల్ నుంచి జూన్ వరకు కొనసాగిన ఈ మూడు ఆపరేషన్లు ఎల్‌టీటీఈ ఉనికిని పరిమితం చేసి, వారి స్థావరాలను కైవసం చేసుకోవడంలోను. ఈశాన్య ప్రాంతంలో ఎన్నికల నిర్వహణకు అడ్డులేకుండా చేయడంలోనూ విజయం సాధించాయి.

**8. అపరేషన్ కాక్టస్ (1988):** 1988 నవంబర్‌లో మాల్దీవులు ప్రభుత్వాన్ని కూల్చడానికి పీపుల్స్ లిబరేషన్ ఆఫ్ తమిళ్ ఈలమ్ (పీఎల్‌ఓటీఈ)కు చెందిన సుమారు 80 మంది సాయుధ తిరుగుబాటు దారులు జరిపిన సైనిక కుట్రను భారత సైన్యం విజయవంతంగా అణిచి వేసింది. మాల్దీవుల అధ్యక్షుడు అబ్దుల్ గయూమ్ విజ్ఞప్తి మేరకు అప్పటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ తక్షణం స్పందించి వందల సంఖ్యలో భారత సైనిక పారట్రూపర్లను విమానాల ద్వారా మాల్దీవులు తరలించి మెరుపు వేగంతో తిరుగుబాటు దారులను అణిచివేశారు. ఈ మొత్తం చర్యను 'ఆపరేషన్ కాక్టస్'గా అభివర్ణిస్తారు.

**9. ఆపరేషన్ 3 స్టార్:** పార్లమెంటుపై దాడి కేసులో దోషిగా పట్టుబడ్డ అఫ్జల్ గురుని ఉరితీసిన రహస్య ఆపరేషన్ ఇది. ఫిబ్రవరి 3, 2013న రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఇతడి క్షమాభిక్ష పిటిషన్‌ను తిరస్కరించాడు. దీంతో ఆపరేషన్‌ను ప్రారంభించిన అధికారులు అత్యంత రహస్యంగా ఫిబ్రవరి 9న ఢిల్లీలోని తీహార్ జైల్లో అఫ్జల్‌కు ఉరిశిక్ష అమలు చేశారు. అనంతరం అతడి మృత దేహాన్ని అక్కడే ఖననం చేశారు. గురు మరో తొమ్మిది మందితో కలిసి 2001 డిసెంబర్ 13న పార్లమెంటుపై దాడికి దిగాడు. అయితే వీరిలో తొమ్మిది మంది మరణించగా అఫ్జల్ ఒక్కడే ప్రాణాలతో పట్టుబడ్డాడు. ఇతడు ఉత్తర కాశ్మీర్‌లోని సోపోర్ జిల్లాకు చెందినవాడు. వైద్య విద్యను మధ్యలోనే వదిలేసి జైష్–ఈ–మహమ్మద్ ఉగ్రవాద సంస్థతో చేరాడు. ఆద్యంతం గోప్యంగా అమలు చేసిన ఉరిశిక్షకు ''ఆపరేషన్ 3 స్టార్'' అని పేరు పెట్టారు.

**10. ఆపరేషన్ ఎక్స్:** ముంబైలో ప్రత్యక్ష దాడికి దిగి దాదాపు 166 మందిని పొట్టన పెట్టుకున్న పాకిస్థాన్ ఉగ్రవాది మొహమ్మద్ అజ్మల్ అమీర్ కసబ్ ఉరిశిక్షకు రహస్యనామం ఆపరేషన్ ఎక్స్. రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కసబ్ క్షమాభిక్ష పిటిషన్‌ను 2012 నవంబర్ 5న తిరస్కరించాడు. దీంతో కసబ్‌కు ఉరి ఖాయమైంది. అత్యంత రహస్యంగా 2012 నవంబర్ 21న పుణెలోని ఎరవాడ జైల్లో ఇతడికి ఉరిశిక్ష అమలు చేశారు. కసబ్ మరో 9 మందితో కలిసి 2008, నవంబర్ 26న ముంబైలోని తాజ్, ఒబెరాయ్ హోటల్, నారిమన్ పాయింట్లలో ప్రత్యక్ష దాడులకు దిగాడు. వీరిలో కసబ్ ఒక్కడే ప్రాణాలతో పట్టుబడ్డాడు. ఈ ఘటనలో తుకారం ఒంబ్లే, హేమంత్ కర్కరే, విజయ్ సలాస్కర్ అనే పోలీస్ అధికారులు, ఏఆర్ చిట్టే అనే డ్రైవర్ అత్యంత ధైర్యసహాసాలను ప్రదర్శించి ప్రాణాలు కోల్పోయారు.

**ఇతర మిలటరీ ఆపరేషన్లు:**

**1. ఆపరేషన్ గుడ్‌విల్ :** జమ్మూ-కాశ్మీర్‌లో ప్రజల విశ్వాసాన్ని పొందేందుకు భారత సైన్యం చేపట్టిన కార్యక్రమం

**2. ఆపరేషన్ సెర్చ్ :** ప్రత్యేక ఖలిస్థాన్ రాష్ట్రం ఏర్పాటు లక్ష్యంతో స్వర్ణ దేవాలయం నుంచి పోరాడుతున్న ఖలిస్థాన్ తీవ్రవాదులను బంధించడానికి చేపట్టిన సైనిక చర్య.

**3. ఆపరేషన్ కూంబింగ్-1 :** తీవ్రవాదుల ప్రాబల్యం గల ప్రాంతాల్లో వారి చర్యలను నిలువరించేందుకు పంజాబ్‌లో జరిపిన కార్యక్రమం.

**4. ఆపరేషన్ షాప్ :** 1984లో స్వర్ణ దేవాలయాన్ని మినహాయించి ఇతర గురద్వారాలపై జరిపిన చర్య.

**5. ఆపరేషన్ బ్లాక్ థండర్ :** 1988లో స్వర్ణ దేవాలయం నుంచి తీవ్రవాదులను ఏరివేయడానికి చేపటింది

**6.ఆపరేషన్ రక్షక్-1, 2 :** పంజాబ్‌లో తీవ్రవాద చర్యలను అదుపు చేసి ఎన్నికలను ప్రశాంతంగా జరపటానికి చేపట్టిన కార్యక్రమం

**7. ఆపరేషన్ నైట్ డామినెన్స్ :** పంజాబ్‌లో రాత్రి వేళల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉగ్రవాద వ్యతిరేక చర్యలను చేపట్టడం

**8. ఆపరేషన్ ఫైనల్‌ఎస్సాల్ట్ :** పంజాబ్‌లో సైన్యం ఉగ్రవాద వ్యతిరేక చర్యలు చేపట్టడం

**9. ఆపరేషన్ విన్ ఓవర్ :** పంజాబ్‌లో ప్రజల అభిమానాన్ని పొందడానికి సైన్యం తీసుకున్న చర్యలు

**10. అపరేషన్ హంట్ డౌన్ :** సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్), కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా కాశ్మీర్‌లోని ఉగ్రవాదుల ఏరివేత చర్య

**11. ఆపరేషన్ టైగర్ :** జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక చర్యలు

**12. ఆపరేషన్ ఫాక్స్:** జమ్ము-కాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక చర్యలు

**13.ఆపరేషన్ విక్రమ్:** ఉగ్రవాదులను నిర్మూలించడానికి జమ్ము-కాశ్మీర్‌లో శాంతిని స్థాపించడానికి జరిపిన సైనిక చర్య

**14. ఆపరేషన్ విజయ్:** కార్గిల్ చొరబాటుదారులను నిర్మూలించడానికి 1999 మే 14న ఈ చర్యను భారత దళాలు ప్రారంభించాయి.

**15. ఆపరేషన్ భజరంగ్ :** అసోంలో ఉల్ఫా తీవ్రవాదులను ఏరివేసేందుకు జరిపిన సైనిక చర్య (1980)

**16. ఆపరేషన్ రైనో :** ఆపరేషన్ భజరంగ్ విఫలం కావడంతో అసోంలో తీవ్రవాదులను, వారి చర్యలను నిరోధించడానికి చేపట్టిన చర్య

**17. ఆపరేషన్ క్లౌడ్ బరస్ట్ :** అసోంలో తీవ్రవాదుల ఏరివేతకు సంబంధించింది

**18. ఆపరేషన్ బ్లూ ప్రింట్ :** అసోం ప్రభుత్వం ఉల్ఫా తీవ్రవాదుల చర్యలను వెలుగులోకి తేవడానికి చేపట్టిన కార్యక్రమం

**19. ఆపరేషన్ సహయోగ్ :** అసోంలో ప్రజల అభిమానాన్ని పొందడానికి సైన్యం చేపట్టిన చర్యలు

**20. ఆపరేషన్ కోబ్రా:** జమ్ము-కాశ్మీర్‌లో తీవ్రవాదుల ఆధిపత్యాన్ని అంతమొందించటానికి సైన్యం చేపట్టిన చర్య

**21. ఆపరేషన్ సైకో :** హజ్రత్ మహల్ మసీదులో దాగి ఉన్న తీవ్రవాదులు, వేర్పాటు వాదులకు ఆహార పదార్థాలు అందకుండా అడ్డుకుంటూ వారిపై ఒత్తిడి పెంచడానికి ఉద్దేశించిన సైనిక చర్య.

**22. ఆపరేషన్ అగ్ని :** ఉత్తర ప్రదేశ్‌లో తెరాయ్ ప్రాంతంలో తీవ్రవాదులను ఏరివేసేందకు చేపట్టిన చర్య.

**23. ఆపరేషన్ క్రాంతి :**అసోంలోని బోడో తీవ్రవాదులను ఏరివేసి వారి నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు భారత సైన్యం చేపట్టిన చర్య

**24. ఆపరేషన్ పరాక్రమ్ :** 2001లో భారత పార్లమెంటుపై దాడి అనంతరం జరిగిన అవాంఛనీయ సంఘటనలు, ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్ సరిహద్దుకు సైన్యం తరలింపు.

**25. ఆపరేషన్ సైక్లోన్ :** నవంబర్ 26, 2009 ముంబాయి నగరంపై ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో తాజ్ హోటల్‌లో దాగి ఉన్న తీవ్రవాదులను ఏరివేయటానికి చేపట్టిన చర్య.

**26. ఆపరేషన్ టోర్నడో :** ముంబాయి నగరంలో తీవ్రవాదుల దాడి నేపథ్యంలో నారిమన్ హోటల్‌లో చిక్కుకున్న బందీలను విడిపించటానికి, తీవ్రవాదులను మట్టుపెట్టడానికి చేపట్టిన సైనిక చర్య.

**27. ఆపరేషన్ స్మైలింగ్ బుద్ధా :** 1974లో రాజస్థాన్‌లో పోఖ్రాన్ వద్ద భారత్ జరిపిన మొదటి అణు పరీక్ష సంకేత నామం.

**28. ఆపరేషన్ శక్తి :** 1998లో రాజస్థాన్‌లో పోఖ్రాన్ వద్ద భారత్ జరిపిన రెండవ అణు పరీక్ష సంకేత నామం.

## జాతీయ పోలీసు ఆపరేషన్లు :

**1. ఆపరేషన్ శాండల్ ఫాక్స్:** గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్‌ను పట్టుకోవడానికి చేపట్టిన కార్యక్రమం

**2.ఆపరేషన్ కోకూన్ :**తమిళనాడుకు చెందిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు వీరప్పన్‌ను నిర్బంధించడానికి చేపట్టిన చర్య.

**3.ఆపరేషన్ మిడ్‌నైట్ :** 1987లో సెంట్రల్ రిజర్వ్ పోలీస్, పంజాబ్ పోలీసులు ఉమ్మడిగా స్వర్ణ దేవాలయం పరిసర ప్రాంతాల్లో దాగివున్న తీవ్రవాదులను పట్టుకునేందుకు చేపట్టిన చర్య.

**4. ఆపరేషన్ బ్లాక్‌రోజ్ :** ఢిల్లీ పోలీసులు తీవ్రవాద చర్యలను పసిగట్టడానికి, ఎదుర్కోవడానికి చేపట్టిన చర్య.

**5. ఆపరేషన్ లోటస్ :** బోఫోర్సు కుంభకోణంలో రహస్యాలను వెలికితీయడానికి చేపట్టిన చర్య.

## ఇతర అపరేషన్లు:

**1. ఆపరేషన్ ఫ్లడ్ :** భారత దేశంలో పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి 1970లో ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం

**2. ఆపరేషన్ ఫ్లడ్‌లైట్ :** ఎర్నాకుళం(కేరళ) జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి చేపట్టిన కార్యక్రమం

**3. ఆపరేషన్ ఫెయిత్ :** భోపాల్ దుర్ఘటన (1984)లో విషవాయువుల ప్రభావం వల్ల భయభ్రాంతులకు గురైన ప్రజలలో నమ్మకాన్ని కలిగించేందుకు చేపట్టిన కార్యక్రమం

**4. ఆపరేషన్ బ్లూ రెవల్యూషన్ :** మత్స్య సంపద ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నం

**5. ఆపరేషన్ బ్లాక్‌బోర్డ్ :** ప్రాథమిక పాఠశాలలకు కనీస వసతులు కల్పించడం ద్వారా ప్రాథమిక విద్యను పరిపుష్టం చేయడానికి చేపట్టిన కార్యక్రమం

**6. ఆపరేషన్ గ్రీన్ గోల్డ్ :** వెదురు ఉత్పత్తులను పెంచేందుకు ఆరంభించిన కార్యక్రమం

**7. ఆపరేషన్ తోడర్‌మల్ :** బీహార్‌లో భూసంస్కరణలు వేగంగా, నిష్పాక్షికంగా జరిగేందుకు చేపట్టిన చర్య

**8. ఆపరేషన్ టి–14:** అవినీతికి వ్యతిరేకంగా 1984లో చేపట్టిన కార్యక్రమం

**9. ఆపరేషన్ ఎక్స్‌లెన్స్ :** 1990లో ఆసియన్ క్రీడల్లో ఉన్నత ప్రతిభను కనబరిచేందుకుగాను భారతీయ క్రీడాకారులకు మెరుగైన శిక్షణ కల్పించడానికి ఉద్దేశించిన కార్యక్రమం.

**10. ఆపరేషన్ చక్రవ్యూహ్ :** డెడికేటెడ్ ఇన్వెస్టిగేటివ్ గిల్డ్ (డీఐజీ), స్టార్ న్యూస్ సంయుక్తంగా ఎంపీలాడ్స్ పథకం కింద పనులు చేపట్టేందుకు అక్రమమార్గాలను అనుసరించిన ఎంపీల చర్యలను బహిర్గతం చేసిన చర్య.

**11. ఆపరేషన్ ధుర్యోధన్ :**పార్లమెంటులో ప్రశ్నలు అడగటానికి డబ్బు తీసుకున్న 11 మంది ఎంపీల వైనాన్ని ఆజ్‌తక్ టీవీ ఛానల్, కోబ్రా పోస్ట్ న్యూస్ పోర్టల్ ఉమ్మడిగా చేపట్టిన చర్య.

**12. ఆపరేషన్ సేవా :** తీవ్రవాదుల భయంతో జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రాన్ని వదిలి వెళ్లిన ప్రజలకు సహాయం చేసేందుకు ఉద్దేశించిన చర్య.

**13. ఆపరేషన్ గజ :** శ్రీకాకుళం జిల్లాలో ఏనుగులు సృష్టించిన విధ్వంసాన్ని అరికట్టేందుకు అటవీ శాఖ 2008లో నిర్వహించిన కార్యక్రమం

**14. ఆపరేషన్–100 :** కార్ల వినియోగదారులు తమ కార్లకు నల్లటి అద్దాలు (కంటెంటెడ్ గ్లాసెస్) వినియోగించరాదని హైదరాబాద్ పోలీసులు ప్రారంభించిన కార్యక్రమం.

## అంతర్జాతీయ ఆపరేషన్లు

**1. ఆపరేషన్ ఒడిస్సీ డాన్ :** 2011లో లిబియాను నిషిద్ధ గగనతల ప్రాంతంగా ప్రకటిస్తూ భద్రతామండలి చేసిన తీర్మానాన్ని అమలు చేసేందుకు లిబియాపై అమెరికా జరిపిన సైనిక చర్య.

**2. ఆపరేషన్ రెయిన్‌బో ఈస్ట్ :** 2004 డిసెంబర్ 26న సంభవించిన సునామీ బాధితుల సహాయార్థం భారత నౌకాదళం, శ్రీలంక సంయుక్తంగా చేపట్టిన కార్యక్రమం

**3. ఆపరేషన్ లీప్ ఫార్వార్డ్ :** లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈలం స్థావరాలను ధ్వంసం చేసే ఉద్దేశంతో శ్రీలంక సైన్యం, నౌకా దళం, వైమానిక దళం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమం.

**4. ఆపరేషన్ సైలెన్స్ :** లాల్ మసీదులోని మతఛాందస వాదులను, తీవ్రవాదులను ఏరివేయటానికి పాకిస్థాన్ సైన్యం చేపట్టిన చర్య

**5. ఆపరేషన్ ఖుక్రీ :** 222 మంది భారత సైనికులను విడిపించటానికి ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాలు సియెర్రాలియోన్‌లో చేపట్టిన చర్య. ఈ చర్య రివల్యూషనరీ యునైటెడ్ ఫ్రంట్‌కు వ్యతిరేకంగా జరిగింది.

**6. ఆపరేషన్ తొపక్ :** భారతీయ యువకులకు ధనాశ చూపి సైనిక శిక్షణ ఇచ్చి భారత దేశంలో అలజడులను సృష్టించడం ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశం. దీన్ని 1988లో జనరల్ జియా-ఉల్-హక్ (పాకిస్థాన్) ప్రారంభించారు.

**7. ఆపరేషన్ ఈగిల్ :** భారత శాంతి పరిరక్షక దళం శ్రీలంకలోని తమిళులకు ఆహార పదార్థాలు, వైద్య సదుపాయాలు, ఇతర సేవలు అందించేందుకు చేపట్టిన చర్య.

**8. ఆపరేషన్ డిజర్ట్ ఫాక్స్ :** అమెరికా వైమానిక దళం ఇరాక్ మీద దాడికి ఉద్దేశించిన చర్య.

**9. ఆపరేషన్ స్పియర్ :** 2006లో ఇరాక్‌లోని ఉగ్రవాదులను నాశనం చేయడానికి అమెరికా సైన్యం చేపట్టిన కార్యక్రమం

**10. ఆపరేషన్ ఓవర్‌లోడ్ :** ఫ్రాన్స్‌ను నాజీల నుంచి విముక్తం చేయడానికి అమెరికా చేపట్టిన చర్య.

**11. ఆపరేషన్ ఇన్‌ఫినిట్ రీచ్ :** లాడెన్ అనుచరగణాన్ని, వారి కార్యకలాపాలను నిర్మూలించేందుకు ఆఫ్ఘనిస్థాన్, సూడాన్‌లలో అమెరికా నిర్వహించిన కార్యక్రమం

**12. ఆపరేషన్ రెడ్ డాన్ :** ఇరాక్ మాజీ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్‌ను పట్టుకోవడానికి అమెరికా సైన్యం చేపట్టిన కార్యక్రమం.

**13. ఆపరేషన్ ఆల్ క్లియర్ :** భూటాన్‌లో భారత వ్యతిరేక శక్తులైన ఉల్ఫా, కమటాపూర్ లిబరేషన్ ఆర్గనైజేషన్, నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడోల్యాండ్ నిర్మూలించేందుకు రాయల్ భూటాన్ ఆర్మీ జరిపిన సైనిక చర్య.

**14. ఆపరేషన్ సన్‌షైన్ :** 1995లో ఎల్‌టీటీఈ కీలక స్థావరమైన జాఫ్నా నగరాన్ని స్వాధీనం చేసుకునేందుకు శ్రీలంక సైన్యం చేపట్టిన కార్యక్రమం.

**15. ఆపరేషన్ ఎన్‌డ్యూరింగ్ ఫ్రీడం :** ఆల్‌ఖైదా ఉగ్రవాద సంస్థను మట్టుబెట్టేందుకు అమెరికా ప్రారంభించిన సైనిక చర్య.

**16. ఆపరేషన్ బోజిన్‌కా :** ఆల్‌ఖైదా తీవ్రవాదులు వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై దాడికి పెట్టుకున్న రహస్య సంకేతం

**17. ఆపరేషన్ డిజర్ట్ స్మార్ట్ :** కువైట్‌లో ఇరాక్ సైనికులను అణచివేసేందుకు అమెరికా సైనిక చర్య (1991)

**18. ఆపరేషన్ రెస్టోర్ హోప్ :** సోమాలియాలో ఐక్యరాజ్య సమితి చేపట్టిన కరవు నివారణ చర్యలు

**19. ఆపరేషన్ పుట్‌బాల్ :** బంగ్లాదేశ్ నుంచి భారత దేశానికి వచ్చిన వారిని తిరిగి పంపే కార్యక్రమం

**20. ఆపరేషన్ చెక్‌మేట్ :** ఎల్‌టీటీఈ తీవ్రవాదులకు వ్యతిరేకంగా భారత శాంతి దళం తీసుకున్న చర్యలు

**21. ఆపరేషన్ ఎర్త్‌కేక్ :** ఎల్‌టీటీఈ తీవ్రవాదులను నిర్మూలించేందుకు శ్రీలంక సైన్యం తీసుకున్న చర్యలు

**22. ఆపరేషన్ అనకొండ :** తోరాబోరా గుహలో దాగి ఉన్న ఆల్‌ఖైదా తీవ్రవాదులను మట్టుబెట్టేందుకు అమెరికా చేపట్టిన చర్య.

**23. ఆపరేషన్ జాయింట్ ఎండీవర్ :** బోస్నియాలో శాంతిని నెలకొల్పేందుకు నాటో చేపట్టిన చర్య

**24. ఆపరేషన్ డెవలప్‌మెంట్ ఎఫర్ట్ :** బంగ్లాదేశ్‌లోని తుపాను బాధితులకు సహాయం చేసేందుకు అమెరికా నౌకా దళం చేపట్టిన చర్య.

**25. ఆపరేషన్ జెరోనిమా:** 2011 మేలో ఒసామా బిన్ లాడెన్‌ను చంపడానికి అమెరికా దళాలు చేపట్టిన ఆపరేషన్. పాకిస్తాన్‌లోని అబొట్టాబాద్‌లో లాడెన్‌ను యూఎస్ సీల్ దళాలు కాల్చి చంపాయి. జెరోనిమా పేరు వివాదాస్పదం కారణంగా ఈ ఆపరేషన్ పేరును 'ఆపరేషన్ నెప్ట్యూన్ స్పియర్' గా మార్చారు.